క్లుప్తంగా

న్యాయ శిల్పం ఆవిష్కరణను జయప్రదం చేయాలి

కడప కార్పొరేషన్: విజయవాడలో ఈనెల 19వ తేదీ జరుగనున్న డా. బీఆర్ అంబేడ్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 20వ డివిజన్ ఇన్చార్జి శ్రీరంజన్‌రెడ్డి, 25వ డివిజన్ కార్పొరేటర్ కె. సూర్యనారాయణ రావు కోరారు. శుక్రవారం స్థానిక ఏపీహెచ్‌బీ కాలనీలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

21న శోభాయాత్ర

కడప కల్చరల్ : ఈనెల 21 న నగరంలో శ్రీరామ మహా శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు అయోధ్య ఐక్య వేదిక నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం ఈ మేరకు వారు హౌసింగ్‌బోర్డు శ్రీ కోదండ రామాలయంలో యాత్ర కరపత్రాలు, బ్రోచర్లను ఆవిష్కరించారు. ఐక్యవేదిక నిర్వాహకులు దేషు వెంకటరెడ్డి, దుర్గాప్రసాద్, సూర్యనారాయణ, చెన్నక్రిష్ణారెడ్డి శోభాయాత్ర వివరాలు వెల్లడించారు. అయోధ్యలో ఈనెల 22న జగదభి రాముని నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా 21న ఉదయం చిన్నచౌకులోని ఆంజనేయస్వామి ఆలయం నుంచి శోభాయాత్ర ప్రారంభమై పలు కూడళ్ల మీదుగా హౌసింగ్ బోర్డు రామాలయానికి చేరుకుంటుందన్నారు. 22న హౌసింగ్ బోర్డు కోదండరామాలయంలో అయోధ్య కార్యక్రమాన్ని డిజిటల్ స్క్రీన్ల ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

భక్తిశ్రద్ధలతో పూజలు

కడప కల్చరల్ : కడప గడ్డిబజారులోని శ్రీ లక్ష్మి సత్యనారాయణస్వామి ఆలయంలో శుక్రవారం కూడారైవెళ్లి ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలంకరించిన రథంపై స్వామి, అమ్మవార్లను స్థానిక వీధుల్లో ఊరేగించారు.

యువత దేశానికి విలువైన సంపద

వైవీయూ : స్వామి వివేకానందుని మాటలు తారకమంత్రాలుగా భావించి స్వశక్తితో ఎదిగే ప్రయత్నం చేస్తే యువత దేశానికి విలువైన సంపదగా నిలుస్తారని ఎమ్మెల్సీ ఎం.వి రామచంద్రారెడ్డి అన్నారు. వైవీయూ జాతీయ సేవాపథకం, నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను వైవీయూలో ఘనంగా నిర్వహించారు. వైవీయూ వీసీ ఆచార్య చింతా సుధాకర్, ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథ్ రెడ్డి, నెహ్రూయువ కేంద్రం సమన్వయకర్త మణికంఠలు స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. ఎన్ వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి , ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ విదేశాల్లో భారతదేశం ఔన్నత్యాన్ని చాటి చెప్పిన గొప్పజ్ఞాని స్వామి వివేకానందుడని పేర్కొన్నారు. ఎస్ .రఘునాథ్ రెడ్డి, మణికంఠ మాట్లాడారు. అనంతరం అతిథులు మై భారత్ వికసిత్ భార త్ కరపత్రాలను, బుక్‌లెట్‌ను విడుదల చేశా రు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత అవగాహన ప్రచారంపై టీ–షర్టు లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సర్వీసుల శాఖ మేనేజర్ సుబ్బరాయుడు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.



వివేకానందుడి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్సీ, వీసీ తదితరులు

వేడుకగా యువజన దినోత్సవం

వైవీయూ: కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో స్వామి వివేకానందుని చిత్రపటానికి వైస్ చాన్సలర్ ఆచార్య బి. ఆంజనేయప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి. సురేంద్రనాథ్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ యువతకు స్వామి వివేకానందుడు ఆదర్శప్రాయుడన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్‌కుమార్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.

– ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానందుని చిత్రపటానికి ప్రిన్సిపాల్ వేమల సలీంబాషా పూలమాల వేసి నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ డా. గురివిరెడ్డి పాల్గొన్నారు.

– కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో ప్రిన్సిపాల్ డా. జి. రవీంద్రనాథ్ మాట్లాడుతూ స్వామి వివేకానందుని మార్గంలో యువత నడుస్తూ గమ్యస్థానం చేరుకోవాలని సూచించారు.

స్వామి వివేకా జీవితం యువతకు ఆదర్శనీయం

కడప కోటిరెడ్డిసర్కిల్ : భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు, హిందూమత ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన స్వామి వివేకానంద జీవితం నేటి యువతకు ఆదర్శనీయమని బీజేపీ జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్‌రెడ్డి తెలిపారు. కడప నగరంలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం బీజేవైఎం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు.



వైవీయూ: డా. వైఎస్ఆర్ ఏఎఫ్‌యూలో జాతీయ యువజన దినోత్సవ వేడుకలు



కడప కోటిరెడ్డిసర్కిల్ : వివేకానంద చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ, బీజేవైఎం నేతలు

'కియా' కారు ఆవిష్కరణ

కడప రూరల్: స్థానిక హోషి ఆటో ప్రైవేట్ లిమిటెడ్ కియా షోరూంలో కియా న్యూ సోనెట్ ది వైల్డ్ రీబోమ్ కారును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ సీ జగన్నాథరెడ్డి మాట్లాడుతూ ఈ సరికొత్త మోడల్ కియా కారులో అత్యాధునిక సదుపాయాలు కలవన్నారు. ఈ కారు షోరూం ప్రారంభ ధర రూ.7.99 లక్షలు అన్నారు. 8 రంగులలో కారు లభ్యమవుతుందని తెలిపారు. బుకింగ్ కోసం సెల్ నంబరు 91007 73485 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చెరకు నిరంజన్, సీ భారతి, సీ హోషిమారెడ్డి, సీ ఆషిష్‌రెడ్డి, షోరూం మేనేజర్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



కియా కొత్త మోడల్ కారును ఆవిష్కరిస్తున్న జగన్నాథరెడ్డి తదితరులు

పది పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాలి

కడప ఎడ్యుకేషన్: రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి పరీక్షల్లో ఉర్దూ మీడియం విద్యార్థులందరూ ఉత్తమ మార్కులను సాధించాలని డిప్యూటీ సీఎం అంజాద్‌బాష కోరారు. కడపలోని డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం డిప్యూటీ సీఎం అంజాద్‌బాష మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఉర్దూ మీడియం సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనార్టీస్ ముద్రించిన పదవ తరగతి స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉర్దూ మీడియం పదో తరగతి విద్యార్థులందరికీ ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందిస్తామన్నారు. పదవ తరగతి పరీక్షలో ఉత్తమ మార్కులు సాధించేందుకు ఈ స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనార్టీస్ (సిఇడిఎం) డైరెక్టర్ మస్తాన్‌వల్లి, అసోసియేట్ మునీర్, రూట వ్యవస్థాపకులు సయ్యద్ హిదయతుల్లా, రూట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, రూట రాష్ట్ర నాయకులు మహమ్మద్ అయ్యూబ్ తదితరులు పాల్గొన్నారు.



రూట నాయకులతో కలిసి పది స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం అంజాద్‌బాష

అభివృద్ధి పథంలో కడప

కడప కల్చరల్ : కడప నగరం ఊహించని వేగంతో అభివృద్ధి చెందుతోంది. ఇటీవలి కాలంలో నగరంలో అన్ని వ్యాపారాలకు సంబంధించిన పెద్దపెద్ద షాపింగ్ మాల్స్ రావడంతో నగర రూపురేఖలే మారిపోయాయి. సంక్రాంతి సందర్భంగా నగరంలోని కూడళ్లన్నీ ప్రముఖ నగరాల అందాలను సంతరించుకున్నాయి. ప్రజలు సాయం సమయంలో ఈ కూడళ్లలో సేద తీరుతూ కుటుంబాలతోసహా తరలివచ్చి ఫోటోలు తీసుకుంటూ సరదాగా గడుపుతున్నారు. రాజీవ్ మార్గ్‌లోని పార్కును నూతనీకరించడంతో సాయంత్రం 5 గంటల నుంచి పిల్లలు, పెద్దలతో సందడిగా కనిపిస్తోంది. ప్రధానంగా నగరంలోని కొత్త కలెక్టరేట్, రిమ్స్ రోడ్డు, రైల్వేస్టేషన్ రోడ్లు పగలు, రాత్రులు కొత్త నగరంలో ఉన్న అనుభూతిని ఇస్తున్నాయి. నగరంలోని ఎర్రముక్కపల్లె, రైల్వేస్టేషన్‌రోడ్డు, మరీ ముఖ్యంగా ఆర్టీసీ బస్టాండు చుట్టుప్రక్కల ప్రత్యేకంగా ఐదారు భారీ కార్పొరేట్ స్థాయి బంగారు నగల దుకాణాలు ఏర్పడడంతో ఈ ప్రాంతానికి కార్పొరేట్ శోభ వచ్చినట్లయింది. దీంతోపాటు లగ్జరీ హోటళ్లు, భారీ స్థాయి కార్పొరేట్ ఆస్పత్రులు కూడా అందుబాటులోకి వచ్చాయి. చాలా ఆస్పత్రుల్లో వైఎస్సార్ ఆరోగ్య శ్రీ సేవలు ఉండడంతో రాత్రింబవళ్లు సందడిగా కనిపిస్తున్నాయి. మొత్తంపై ఇటీవల జరిగిన అభివృద్ధితో కడప నగరం కొత్త అందాలను సంతరించుకుంది.

అందుబాటులో ఆధునిక వైద్య సేవలు

కడప రూరల్: జిల్లా కేంద్రమైన కడప నగరం ఆధునిక వైద్య సేవలకు నిలయంగా మారింది. ప్రజలకు అందుబాటులో ప్రైవేట్ ఆసుపత్రులు ఉన్నాయి. ఇక్కడ ఆధునిక వైద్య సేవలు లభిస్తున్నాయి.

ఆరెమ్స్ డెంటల్ కేర్‌లో....

సీఎస్ఐ హై స్కూల్ ఎదురుగా ఉన్న ఆరెమ్స్ డెంటల్ ఆసుపత్రిలో దంత వైద్యానికి సంబంధించి మెరుగైన వైద్యం లభిస్తున్నట్లు ఆ హాస్పిటల్ వైద్యులు శరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. అలైనర్స్, స్మైల్ డిజైనింగ్, ఫ్లాప్ సర్జరీ, ప్రొస్థటిక్ ఐస్, ఫింగర్స్ అండ్ ఇయర్స్‌తో ఫుల్ మౌత్ రీహెబిలిటేషన్ వైద్య సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.



శరత్‌కుమార్ రెడ్డి

జేబీ ఆర్థోపెడిక్‌లో...

రాయలసీమలోనే పూర్తి స్థాయి ఆర్థోపెడిక్ సెంటర్ జేబీ ఆసుపత్రి అని ఆర్థోపెడిక్ వైద్యులు జహంగీర్‌బాష అన్నారు. అత్యాధునిక రోబొటిక్ కీళ్ల మార్పిడి, పాలీ ట్రామా, రీజనటిక్ ఆర్థోపెడిక్స్ వైద్య సదుపాయాలు కలవని తెలిపారు. ప్రజలు వైద్య సేవల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లనవసరం లేకుండా జేబీ ఆసుపత్రిలోనే ఆధునిక వైద్య సేవలు ఉన్నాయని పేర్కొన్నారు.



జహంగీర్ బాష

అమృత మైండ్ కేర్‌లో....

మానసిక, నరాల వ్యాధులకు అమృత మైండ్ కేర్‌లో మెరుగైన వైద్య సేవలు లభిస్తున్నట్లు ఆ హాస్పిటల్ వైద్యులు జీ హరిత పేర్కొన్నారు. తమ ఆసుపత్రిలో భయం, దిగులు, ఆందోళన తదితర మానసిక వ్యాధులకు మంచి వైద్యం అందుబాటులో ఉందన్నారు.



జీ హరిత

గురిజాల స్కిన్ క్లినిక్‌లో....

గురిజాల స్కిన్ క్లినిక్‌లో సోరియాసిస్, బొల్లి వ్యాధులకు ఫోటో థెరపీ వైద్య సేవలు కలవని డాక్టర్ జీ పవన్‌రెడ్డి తెలిపారు. అవాంఛిత రోమాలు, పచ్చ బొట్లు, పుట్టు మచ్చలకు లేజర్ ట్రీట్‌మెంట్‌తో పాటు హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ తమ ప్రత్యేకత అని పేర్కొన్నారు.



జీ పవన్‌రెడ్డి

నేడు శిల్పారామంలో ముగ్గుల పోటీ

కడప కల్చరల్ : సంక్రాంతి సంబరాల్లో భాగంగా కడప శిల్పారామంలో శనివారం ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహణాధికారి పి.శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోటీ ఉంటుందన్నారు. ఆసక్తిగలవారు 88866 52058 , 97030 75636 పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

ముగ్గుల పోటీలు

కడప కల్చరల్ : నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ. 3 వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 2 వేలు, తృతీయ బహుమతిగా రూ. 1000 అందజేశారు.

మోటార్‌సైకిల్ దగ్ధం

కడప అర్బన్: నగరంలోని అంబేద్కర్ సర్కిల్‌లో శుక్రవారం ఓ వ్యక్తి మోటార్ సైకిల్‌పై వస్తుండగా వున్నట్లుండి షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించాయి. ఆ వ్యక్తి గమనించి వాహనాన్ని వదిలి పారిపోయాడు. స్థానికులు ఆ మంటలను ఆర్పివేశారు.